# మంథనిలో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

**- మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలి**

**- జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ , మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు - పోతరవేని క్రాంతి**




**అగ్నిధార న్యూస్ మంథని :**పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం బోయినపేట నుండి అంబేద్కర్ చౌక్ వరకు మత్స్యకార్మికులు ర్యాలీగా వచ్చి గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు విన్యాసాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మత్స్యశాఖ పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి మాట్లాడుతూ...సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని మత్స్యకార్మికులకు సహకారం ఎంతో ఉండాలని , సరైన రీతిలో ప్రభుత్వ పథకాలను ఏర్పాటు చేసి మత్స్య కార్మికులను ఆదుకోవాలని అంతేకాకుండా ప్రతి సంవత్సరం నాసిరకం చేప పిల్లలతో మత్స్యకారులు ఎన్నో రకాలుగా నష్టపోతున్నారు దీనికి బదులుగా నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టాలి లేనియెడల ఉత్తమమైన చాప పిల్లను సకాలంలో మత్స్యకారులకు అందించాలని తెలియజేశారు.అంతేకాకుండా మత్స్యకారులకు సంబంధించి ఇన్సూరెన్స్ లో , చేయూత కోసం ప్రభుత్వం ఆలోచన చేసి వీరి ఉన్నతికి కావలసిన ప్రణాళికను ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సబ్బని సమ్మయ్య, పోలు కనుక రాజ్,అంకరి కుమార్,గంధం వెంకట స్వామి,బయ్యా రాజేష్,కుంట బద్రి, సబ్బనీ సంతు, బొజ్జ శ్రీనివాస్,డిష్ రాజ్, పోలు శివ,మబ్బు నాగరాజ్,గుండా సాగర్, పొలు కృష్ణా,బయ్యి జగదీష్, నడిపిరాజ్,జడిగల లక్ష్మణ్,అంకరి శివ పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే చర్యలు



**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి) జిల్లా ఝరాసంగం,:** బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శ్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారిణి లలితకుమారి అన్నారు. గురువారం ఝరాసంగంలోని జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడ పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. 18 సం రాలు నిండిన తర్వాత పెళ్లి చేయాలి అని అన్నారు.అప్పుడు వారు శారీరకంగా బలంగా ఉన్నప్పుడే ఇంకో. బిడ్డకు జననివ్వగల్గుతారు అని అన్నారు బాల్య వివాహాల వల్ల తల్లి శిశువు మరణాలు సంభవిస్థాయి అని పేర్కొన్నారు.. అందువల్ల బాల్యవివాహాలు చేయరాదు అని అన్నారు.బాల్యవివాహాలు జరిపితే కళ్యాణ లక్ష్మి పథకం వర్తించదు అని అన్నారు, బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా 181, 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్య క్రమంలో సీడీపీవో అంజమ్మ,డి ఎచ్ ఈ డబ్లూ జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, విశాల, సూపర్ వేజర్స్ అనితాకుమారి,ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తుడుం శ్రీశైలంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామం యువ నాయకుడు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు తుడుం శ్రీశైలం జన్మదిన సందర్భంగా హైదరా బాద్ లో తన నివాసం లో శాలువా కప్పి పూల బొకేతో సన్మానం చేసి కేక్ కట్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ,గౌడ సంఘం తాలూకా అధ్యక్షుడు ముకు రాల అశోక్ గౌడ్ యువ నాయకుడు మాడుగుల అఖిల్ పాల్గొన్నారు.

# వెల్ కేర్ ఫార్మసీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం

**మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కడ్తాల్ మండల కేంద్రంలో ముద్విన్ గ్రామస్తులు ఆర్ మహేష్ నూతనంగా ప్రారంభించిన వెల్ కేర్ ఫార్మసీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ, యువత స్వయంకృషితో ఎదగాలని ఎదిగిన వాళ్ళు నలుగురికి ఉపాధి కల్పించాలని సూచించారు. అలా యువత నలుగురు ఉపాధి కల్పించినప్పుడే దేశం అభివృద్ధి లోకి పయనిస్తుందని సూచించారు. ఈ సందర్భంగా మహేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కిషన్, జగన్, శ్రీకాంత్, రాజు, నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ కరువు








**- నిద్రమత్తు నుండి మేల్కొని అధికారులు**

**- మురికి కాలువలో వృధాగా పారుతున్న మంచినీరు**

**అగ్నిధారన్యూస్ మంథని :** రాష్ట్రంలో ఉన్న ప్రజల మంచినీటి సమస్య పరిష్కారానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటింటికీ మంచినీరు అందించే బృహత్తర పథకాలను అమలు చేస్తుంటే , ప్రజల దాహార్తిని తీర్చే మంచినీరు అధికారుల పర్యవేక్షణ లేక ప్రతిరోజు మురికికాలువలో వృధాగా పోతున్న దృశ్యాలు మంథని నియోజకవర్గ పరిధి భూపాలపల్లి జిల్లా మల్హర్ రావ్ మండలం తాడిచెర్ల గ్రామ పంచాయతీలోని గౌండ్ల పల్లె , సిటీ పల్లె , పలు కాలనీలలో కండ్ల ముందు కనపడుతున్న గాని అధికారులు మాత్రం చోద్యంగా చూస్తూ దాట వేస్తున్నారు.గ్రామ స్థాయిలో ఉన్న అధికారుల నిర్లక్ష్యానికి పేద ప్రజలకు మంచినీరు అందకుండా వృధాగా నీరంతా మురికి కాలువలలో పారుతూ పోతున్న మంచినీటి పరిష్కారానికి అధికారుల నుండి మోక్షం ఎప్పుడు కలుగుతుందో వేచి చూడాలి.

# నిరుపేద ప్రజలకు వరంలా సుంకిరెడ్డి సేవలు.







## కొనసాగుతున్న వైద్య సేవలు

**అగ్నిధారన్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిర సేవలు మూడు రోజుల నుండి నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ రచ్చ శ్రీ రాములు, సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత నిరుపేద ప్రజలకు వరంలా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిబిర సేవలు కొనసాగుతున్నాయి. ఇంకా ఆరు రోజుల పాటు ఈ నెలనవంబర్ 27 బుధవారం వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందని తెలిపారు.మూడవ రోజు సాయంత్రానికి 640 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 290 మందికి పైగా కంటి అద్దాల పంపిణీ చేశామని, 36 మంది పేషంట్లు శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు. ఇంకా ఆరురోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ నరేందర్ గౌడ్, కొండల్ రెడ్డి, గొడుగు మల్లయ్య, శివ, కొండల్ యాదవ్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ అమ్మ వారి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాం

**నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలోని మైసి గండి మైసమ్మ అమ్మ వారిని దర్శించుకున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి దేవాలయ నిర్వాహకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా మైసి గండి మైసమ్మ అభివృద్ధికి గతం లో మంత్రి గా చేసిన మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్,ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి,తో దేవాలయం అభి వృద్ధి చేయడం జరిగింది అని అన్నారు .ఆలయ ట్రస్టు చైర్మన్ శిరోలి పంతునాయక్ మాట్లాడుతూ, , దేవస్థానం ఫౌండర్ ట్రాస్టు ఛైర్మెన్ శిరోలీ పంతు నాయక్ మాట్లాడుతూ, మైసి గండి మైసమ్మ దేవస్తానం శివాలయం రామా లయం అభివృద్ధి చేయడం జరిగింది అని రాబోవు రోజుల్లో ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో టీ పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, దేవస్థానం ఫౌండర్ ట్రాస్టు ఛైర్మన్ శిరోలి పంతునాయక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రెవెన్యూ సిబ్బంది




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే రెవెన్యూ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. మండల కార్యాలయంలో పనిచేసే ముగ్గురు రెవెన్యూ అసిస్టెంట్లు ఇసుక వ్యాపారులతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. రాత్రివేళలో కాపు కాసి ఇసుక ట్రాక్టర్లను అడ్డగించి డబ్బులు ఇచ్చిన వారిని వదిలిపెట్టి ఇవ్వని వారిని పట్టుకెళ్ళి కేసులు చేస్తామని బెదిరిస్తూ భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇవ్వని వారి ఫిల్టర్ ఇసుక స్థావరాలు కూల్చి వేస్తున్నారు. చాలా రోజుల నుంచి ఈతతంగం కొనగా సాగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ మధ్యన విషయం తాసిల్దార్ వరకు చేరడంతో కొద్ది రోజులు సైలెంట్ అయినా, మళ్లీ మధ్యవర్తి ద్వారా అక్రమ వసూళ్లకు తెర తీశారు. ఈ విషయం తాసిల్దార్ తిరుపతయ్య దృష్టికి తీసుకువెళ్లగా విషయం నా దృష్టికి వచ్చిందని విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన గోరటి సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తేలు సుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్య%శీ%లో గోరటి సాయిలు కుమారుడు గోరటి మల్లేష్ కు 3వేల రూపాయలు,స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు 3వేల రూపాయలు మొత్తం 6000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకట్ రెడ్డి, రైతూ సమన్వయ సమీతి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్ మదమ్మోహ రావు, రంగయ్య. విజయ డెయిరీ అధ్యక్షులు కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి . బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ఉప్పల వెంకటేశ్ మిత్ర బృందం సభ్యులు వట్టెపు కిషోర్. యువ నాయకులు తలారి పురుషోత్తం,బీజినేపల్లి బాలరాజు, వట్టేపు గణేష్, ఆంజనేయులు, పెరుమ్మల్ల రమేష్ ,కృష్ణ.గ్రామ నాయకులు పాండు,రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

